కర్నూలు । నంద్యాల
వార్త
8 అక్టోబర్ 2025 బుధవారం పేజీలు 4

## నగర ప్రగతే మా ధ్యేయం: మంత్రి టీజీ భరత్

**: రూ.4.33 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**కర్నూలు హాస్పటల్ అక్టోబర్ 7(ప్రభాతవార్త :** కర్నూలు నగర అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం నగరంలోని వివిధ వార్డుల్లో రూ.4.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, 13వ వార్డులో బసవా సర్కిల్ వద్ద సెంట్రల్ మీడియన్ అభివృద్ధి, 8వ వార్డులో మహిళల కమ్యూనిటీ టాయిలెట్, మోతియా హైస్కూల్ వెనుక భాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 17వ వార్డు జోహరాపురంలో సీసీ రోడ్లు, 18వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ పునర్నిర్మాణం, 24 మరియు 25వ వార్డుల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పునరుద్ధరణ, నగరంలోని పలు ప్రాంతాల్లో డివైడర్లకు పెయింటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రజా సమస్య లను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తు న్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ నిజాయితీగా పనిచేస్తున్నారని, ఆయనపై కొందరు అనవసర ఆరోపణలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపి స్టేట్ హజ్ కమిటీ సభ్యుడు మన్సూర్ అలీ ఖాన్, టిడిపి నేతలు, బూత్ ఇంచార్జీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి రాకతో.. క్షేత్ర వైభవం..!

**: శ్రీశైలంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**

**శ్రీశైలం అక్టోబర్ 07 ప్రభాతవార్త:** శ్రీశైలం మహాక్షేత్రానికి ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ మీడియాకు వెల్లడించారు శ్రీశైలం క్షేత్రానికి ప్రధానమంత్రి రాకతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందని మాదవ్ అభిప్రాయపడ్డారు అంతేకాకుండా శ్రీశైలం మల్లన్న క్షేత్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొట్టమొదటి సారిగా శ్రీశైలం రావడం హర్షించదగ్గ విషయమన్నారు ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్రం అభివృద్ధి చేందుతుందని క్షేత్ర విశిష్టత వైభవం పెరుగుతుందన్నారు అయితే ముందుగా శ్రీశైలం క్షేత్రం పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటించే ప్రదేశాల ఏర్పాట్లను రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు మాదవ్ ఎంపి బైరెడ్డి శభరి జిల్లా కలెక్టర్ రాజకుమారి ఈఓ శ్రీనివాసరావు సిబ్బందితో కలసి ఏర్పాట్లను పరిశీలించారు స్వామిఅమ్మవార్ల దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోది చేరుకుని చత్రపతి శివాజి ద్యాన మందిరం మరియు శివాజి రాజదర్బార్ లో కొంతసేపు సందర్శించనున్నట్లు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాదవ్ తెలిపారు అనంతరం కర్నూలులో నిర్వహించే రోడ్ షోలో ప్రధానమంత్రి పాల్గొంటారని అధ్యక్షుడు మాదవ్ తెలిపారు అంతేకాకుండా కర్నూలులో జరిగే రోడ్ షోలో ప్రదాని ప్రసంగిస్తారని సరళీకృత జిఎస్టి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తారని మాదవ్ తెలిపారు



# బీసీ గురుకులాల.. ఏర్పాటు..!

- మహర్షి వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు
- పలువురు మంత్రులు హాజరు
- అట్టహాసంగా కార్యక్రమం



**కర్నూలు, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరిన్ని బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ప్రకటించారు. వెనుకబడిన తరగతుల విద్యా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఉన్నత విద్య చదవే బీసీ విద్యార్థులకు పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు ప్రభుత్వమే బ్యాంకులకు గ్యారంటీగా వ్యవహరించనుందని చెప్పారు. మంత్రి సవిత మంగళవారం కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జరిగిన మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనం చేశారు.

సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకులను ఎస్టీల్లో చేర్చేలా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ప్రభుత్వం టీడీపీదేనని పేర్కొన్నారు. వాల్మీకులను ఎస్టీ వర్గంలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సవిత స్పష్టం చేశారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత చెప్పారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన సుమారు 250 మంది అభ్యర్థులు టీచర్లుగా ఎంపికైనట్లు తెలిపారు. ప్రతి బీసీ ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత అన్నారు. ఇందుకోసం స్వయం ఉపాధి యూనిట్లు, సూపర్ సిక్స్ పథకాలు, మెగా డీఎస్సీ, జీఎస్టీ లాంటి కార్యక్రమాల ద్వారా బీసీ వర్గాలకు అధిక లబ్ధి చేకూరిందని వివరించారు.

**వాల్మీకుల ఎస్టీ హోదా కోసం కృషి – మంత్రి టీజీ**

భరత్‌వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడికి పూర్తి అవగాహన ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్నందున ఈ కృషికి సానుకూల ఫలితాలు వస్తాయని చెప్పారు. వాల్మీకి భవన నిర్మాణానికి టీజీవీ సంస్థ తరఫున ఒక కోటి రూపాయలు విరాళం అందజేస్తానన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వాల్మీకుల విద్యాభివృద్ధికి వసతి గృహాలు పెంచాలని కోరగా, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వాల్మీకి యూనివర్సిటీ స్థాపనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ..2017లో చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి పంపిన ప్రతిపాదనలను గుర్తుచేసి, ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని పూర్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా రామాయణంలోని విలువలను వివరించి, అక్షరాస్యత పెంపునకు చర్యలు చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యేలు గౌరు చరిత, పార్థసారధి, గుమ్మనూరు జయరాం లు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బస్తిపాటి నాగరాజు, అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కార్పొరేషన్ చైర్మన్లు దేవేంద్రప్ప, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు, వాల్మీకి వర్గ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**– వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శం**
**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, అక్టోబరు07, ప్రభాతవార్త;** వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం పట్టణం, కోసిగి పట్టణంలో వాల్మీకులు, హిందువులు మంగళవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోదరులు మంత్రాలయం సింగిల్‌విండో చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి, టీడీపీ నియోజకవర్గ యువ నాయకులు ఎన్.రాకేష్‌రెడ్డి, ఎన్.రాజారెడ్డిలు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ సాధనకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా ఇచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం, కోసిగి మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రామిరెడ్డి, ముత్తురెడ్డి, జ్ఞానేష్, సొసైటీ చైర్మన్ నాడిగేనేని అయ్యన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ నర్సి రెడ్డి, వ క్రేని వెంకటేష్, చావిడి వెంకటేష్, సాతనూరు కోసిగయ్య, వలుగుంద కోసిగయ్య, అరివిలి, వీరేష్, లక్ష్మయ్య, వరదరాజులు, ఎంపీటీసీ వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మయ్య, మేకల నరసింహులు, మధు, పోతుల వీరారెడ్డి, ఉప్పలపాటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోది దర్శనం... శ్రీశైల ప్రగతికి నిదర్శనం..!

- : శ్రీశైల క్షేత్ర రూపురేఖలు మార్చేందుకు ప్రతిపాదనలు సిద్దం
- : దేశ ప్రధాని పర్యటనతో బృహా ప్రణాళికకు ఊతం
- : రూ.16.57కోట్లతో క్షేత్ర సమగ్రాభివృద్ధికి బ్లూ ఫ్రింట్ సిద్దం
- : నెరవేరనున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయం
- : తిరుమల, శబరిమల తరహాలో అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి



**ఆత్మకూరు, అక్టోబర్07, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి, శబరిమల దివ్యక్షేత్రాల తరహాలో శ్రీశైల పుణ్యక్షేత్రాని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్దం చేస్తుంది. ఈ నేపధ్యంలోనే శ్రీశైలం పుణ్యక్షేత్రానికి దేశ ప్రధాని నరేంద్రమోది ఈనెల 16వతేదిన శ్రీశైలంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకోని కర్నూలు – నందా ్యల ఉమ్మడి జిల్లాల పరిధిలో రోడ్డు షో కార్యక్రమాని చేపట్టనున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయం నేరవేరనుంది. ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీశైల పుణ్యక్షేత్రం అభివృద్ది చేసి ప్రపంచ దేశాలకే శ్రీశైలం పుణ్యక్షేత్రంను మొదటి స్థానంలో నిలపాలనే ఆశయంతో 2016 – 2017 – 2018 సంవత్సరాలలో టిడిపి ప్రభుత్వంలో రూ.400ల కోట్లకు పైగా శ్రీశైల పుణ్యక్షేత్రాని అభివృద్ది చేశారు. ఇన్నర్‌రింగు రోడ్డు, షాపింగ్ కాంప్లెక్సులు రహాదారులు, శ్రీశైలం దేవస్థానం అబివృద్దితో పాటు పర్యటక ప్రదేశంగా శ్రీశైలం నిలిచే విదంగా ఎన్నో అభివృద్ది కార్యక్రమాలు చేపట్టారు. 2024 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ అభ్యర్థిపై మళ్లీ ఎంఎల్ఏ పదవి బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ ప్రజల అభివృద్ది, సంక్షేమం కోసం పాటుపడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రాని ఆద్యాత్మిక ప్రదేశంగా ఏర్పాటు చేయాలనదే ఓ పెద్ద సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. ప్రదాని మోది దర్శనం శ్రీశైల ప్రగతి దర్శనంగా మారనుంది. శ్రీశైల క్షేత్ర రూపురేఖలు మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్దం చేసిన్నట్లు సమాచారం. వేల కోట్ల అభివృద్ధికి కేంద్రం అనుమతులు వస్తే శ్రీశైల పుణ్యక్షేత్రం దేశంలోనే ఒక దివ్యక్షేత్రంగా నిల్వనుంది. ప్రదాని పర్యటనతో బృహ ప్రణాళికకు ఊతం పలుకుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు శ్రీశైలం అభివృద్దిపై అధికారులతో ఇది వరకే సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైల పుణ్యక్షేత్రం అభివృద్దికి ముందుకు కొనసాగాలంటే అటవీశాఖ అధికారులు బాధ్యతలు ఎంతో కీలకంగా ఉన్నాయి. 2వేల హెక్టార్ల అటవీ భూమిని దేవదాయశాఖకు ఇచ్చేందుకు మార్గం సుగమంగా మారనుంది. రూ.16.57కోట్లతో క్షేత్ర సమగ్రాభివృద్దికి బ్లూప్రింట్‌ను సిద్దం చేసి మాస్టర్ ప్లాన్‌తో శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దివ్య క్షేత్రంగా అభివృద్ది చేసేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. ఇప్పటి వరకు శ్రీశైలానికి దేశ ప్రధానులు అయిన నెహ్రూ, ఇందిరాగాంధీ, పివి.నరసింహారావు తరువాత మోడి శ్రీశైలం రాకతో అధికారులందరు అభివృద్దిపై దృష్టి సారించనున్నారు. 16వతేది శ్రీశైల పుణ్యక్షేత్రం నరేంద్రమోది రాకతో ఎంతో ఆద్యాత్మిక ప్రాంతంగా మరోసారి నిల్వ నుంది. శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ది కోసం పాటుపడుతున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయం నేరవేరనుంది.



## ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**: పోలీస్ అధికారులకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచనలు**





**కర్నూలు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** అక్టోబర్ 16న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది శ్రీశైలం, కర్నూలు జిల్లాలకు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. మంగళవారం ఓర్వకల్లు మండలంలోని నన్నూరు రాగమయూరి ప్రాంతంలో జరగనున్న బహిరంగ సభ స్థలం, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్లు, హెలిప్యాడ్ ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నలుమూలల నుండి సభకు వచ్చే మార్గాలను కూడా జిల్లా ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రధాని పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని పేర్కొన్న ఆయన, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో, క్రమశిక్షణతో తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, భద్రతా వ్యవస్థలో ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, రవాణా నియంత్రణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రజా నియంత్రణ వంటి అంశాలపై ఇతర శాఖల అధికారులతో కూడిన సమీక్ష కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇంటెలిజెన్స్ మరియు రెవెన్యూ శాఖాధికారులు పాల్గొన్నారు.

# బంగారు వ్యాపారమంటే.. దోపిడేనా..!

**భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రజలతో విడదీయరాని అనుబంధం ఉంది.మహిళలకు బంగారు నగలపై మహా మోజు. ఆడంబారానికి, అలంకారానికి, సమాజంలో హోదాకు పసిడి చిహ్నంగా మారింది. రోజురోజుకు కనకం ధరలు హద్దు అదుపు లేకుండ పెరిగిపో తున్నాయి. అయినప్పటికీ బంగారం వ్యాపారం మాత్రం జోరుగానే సాగుతోంది.సామాన్యులకు దూరమవుతున్న బంగారు వ్యాపారులకు మాత్రం కాసులు కురిపించే కల్పవృక్షంలా మారింది. ఒకవైపు పెరుగుతున్న ధరలు, మరోవైపు వ్యాపారుల మోసాలు ప్రజలను పసిడి దూరమవుతుంది. ఎటు వంటి అనుమతులు లేకుండ వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నకిలీ హాల్ మార్క్? తో నగలను విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు. ప్యాపిలి పట్టణంలో జోరుగా సాగుతున్న బంగారు జీరో వ్యాపారంపై ప్రభాతవార్త కథనం.**

- : జోరుగా సాగుతున్న జీరో వ్యాపారం
- : లైసెన్స్ లేకుండానే గోల్డ్ బిజినెస్
- : అమ్మితే అడవి..కొంటె కొరివి
- : కంప్యూటర్ బిల్లులు ఇవ్వరు..
- : తెల్ల కాగితంపై రాతలు
- : పసిడి వ్యాపారులపై చర్యలు శూన్యం



**ప్యాపిలి అక్టోబర్ 7(ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని ప్యాపిలి పట్టణంలో అనుమతులు లేకుండా బంగారు వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. జీఎస్టీలు కట్టకుండ వ్యాపారులు నగల అమ్మకాలలో జిమ్మిక్కులు చేస్తున్నారని ప్రజలు చెప్పుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న ధర కంటే అధికంగా ప్యాపిలిలోని బంగారు అంగళ్ళలో వ్యాపారులు విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పసిడి నగల నాణ్యత నిర్ధారణ కోసం వేసే హాల్ మార్క్ కూడ నకిలీలు చేస్తున్నారంటే దోపిడి వ్యాపారం ఏ విధంగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అవసరానికి నగలను అమ్మడానికి వెళ్ళితే తక్కువ ధరకు అడుగుతారని, కొనడానికి వెళ్ళితే మాత్రం తరుగులు, మజూరి పేరుతో దోపిడి చేస్తున్నారని వినికిడి. చెన్నై, బొంబాయి నుంచి బిల్లులు లేకుండ తెచ్చిన నగలను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని చెపుతున్నారు. బంగారం నాణ్యతపై అనుమానాలు ఉన్నప్పటికీ ఏమి అడగలేక నగలను కొనుగోలు చేసి ప్రజలు మోసపోతున్నప్పటి అధికారులు మాత్రం సాదారణ తనిఖీలు కూడ చేయడం లేదు. కంప్యూటర్ బిల్లులు ఇవ్వరు..తెల్ల కాగితాలపై బిల్లులు వేసి ఇస్తున్నారని, ఒకవేళ మోసపోయినట్లు గుర్తించినా పిర్యాదు చేయడానికి ఎటువంటి ఆధారాలు లేకుండ బంగారు వ్యాపారస్తులు కాగితాల బిల్లును చేతిలో పెడుతున్నారని ప్రజలు చెప్పుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బంగారు షాపులపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకొని మోసాలను నివారించాలని ప్రజలు కోరారు.

## వాల్మీకి జయంతి వేడుకలలో.. ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** అలూరు పట్టణంలో రామాయణం రచయిత ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, ఎమ్మెల్సీ మదుసూధన్ పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం వాల్మీకి సోదరుల ఆహ్వానం మేరకు వారు పాల్గొని మాట్లాడుతు వాల్మీకి మహర్షి కేవలం వాల్మీకులకు మాత్రమే దేవుడు కాదని అందరికి దేవుడని, భారతదేశానికి రామాయణం పరిచయం చేసిన మహానుబావుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్, జడ్పీటిసి, ఎపిపి, వాల్మీకి సోదరులు, సర్పంచ్, రాష్ట్ర కార్యవవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆలూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, ఎంపిపిలు, ఎంపిటీసిలు, కో–కన్వీనర్, నాయకులుచ, కార్యకర్తలు, బి.వి.ఆర్.అభిమానులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే

**పత్తికొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త:** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు చిన్నారుల మానసిక ఆరోగ్య పెరుగుదలకు పోషఖామార అవశ్యకతపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహణ కల్పించారు. అందుబాటు ధరల్లో దొరికే జామ, మునగ, ఆకు కూరలు, కాయగూరలు వంటి పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు విరివిగా తీసుకొని ఆరోగ్య వంతంగా జీవితం గడపాలని ఆయన వివరించారు. పుట్టిన వెంటనే చిన్నారులకు వ్యాధి నిరోధకశక్తి తల్లిపాలు దోహాదపడుతాయని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు చేసిన పిండి పంటలను పరిశీలించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పంట నమోదుతో ప్రభుత్వ రాయితీలు వర్తింపు

- పత్తిలో తేమశాతం లేకుండా చూసుకోండి
- రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించండి
- జిల్లా వ్యవసాయ అధికారిణి వరలక్ష్మి



**దేవనకొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త;** రైతులు పంట నమోదు చేయించుకున్నప్పుడే ప్రభుత్వం నుంచి అన్ని రకాల రాయితీలు, ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం అన్నింటినీ పొందగలుగుతారని జిల్లా వ్యవసాయ అధికారిణి వరలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం దేవనకొండ క్రాస్ రోడ్డులోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో మారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పత్తి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పత్తి ఉత్పత్తులను మార్కెట్లకు అమ్మకానికి తీసుకెళ్లేటప్పుడు 8 శాతం లోపు తేమ ఉండేలా తీసుకెళ్లినప్పుడే గిట్టుబాటు ధర దక్కుతుందన్నారు. నాణ్యమైన పత్తి, నాసిరకం పత్తి వేరు చేయాలన్నారు. అలా చేయకుండా తీసుకెళ్తే ధర తగ్గుతుందన్నారు. రైతులు పంటల్లో రసాయనిక ఎరువులను తగ్గించి, సేంద్రియ ఎరువులను ఆడాలన్నారు. యూరియాను అధికంగా వాడితే పర్యావరణ ముప్పు ఉంటుందన్నారు. సేంద్రియ ఎరువులను వాడి ఆహార ఉత్పత్తులను పెంచాలన్నారు. పత్తికొండ ఏడీఏ విజయమోహన్, డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు ఉషారాణి, సురేష్, అక్బర్‌బాషా, నాగరాజు, మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, వివిధ గ్రామాల ఫెసిలేటర్స్, రైతులు పాల్గొన్నారు.

**- అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ; టీడీపీ మండల కన్వీనర్**

అధిక వర్షాలతో మండలంలో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, జనసేన నాయకులు కటిక ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి నరసారావులు జిల్లా వ్యవసాయ అధికారిణి వరలక్ష్మికి వినతి పత్రం అందించారు.

## ఆటోను తప్పించబోయి ట్రాక్టర్ డీ కొనడంతో కూలిన పాఠశాల ప్రహరిగోడ

**పగిడ్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్త :**



నందికొట్కూరు నుండి పగిడ్యాలకు వస్తున్న ఆటోను తప్పించబోయి ట్రాక్టర్ ఢీ కొనడంతో లక్ష్మాపురం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రహారిగోడ కూలిపడిన సంఘటన మంగళవారం పగిడ్యాల మండలంలో చోటుచేసుకుంది. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పగిడ్యాల మండలం సంకిరేణిపల్లెలో ఎపి 21 టిఈ 3934 నెంబరుగల ట్రాక్టర్‌రాళ్లను అన్‌లోడ్ చేసి తిరిగి పగిడ్యాల మీదుగా నందికొట్కూరు వెళ్తున్న నేపథ్యంలో అంచవద్ద వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలపాఠశాల వద్ద నందికరొట్కూరు నుండి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి గురుకుల బాలిక పాఠశాల ప్రహారిగోడను ట్రాక్టర్ డీ కొనడంతో కోడ కూలిపడింది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు స్వల్పగయాలయ్యాయి. అయితే ప్రమాదం జరగకపోవడంతో ఆటోలో ఉన్న ప్రయాణికులు, ట్రాక్టర్ డ్రైవర్ ఒక్కసారిగా ఊపరిపీల్చుకున్నారు. ఇటీవల భారీగాకురిసిన వర్షాలకు పాఠశాల ప్రహారిగోడ కొణిదేలకు వెళ్లె వైపు కూలిపోవడం జరిగింది. ఇంతవరకు ఏలాంటి నిర్మాణానికి నోచుకోలేదు. అదేవిధంగా నందికొట్కూరు నుండి పగిడ్యాలకు వస్తున్న ముఖ్యమైన ప్రధానరహదారిపై ప్రహరి గోడ కూలిపోవడం జరిగింది. సంబంధిత అధికారులు స్పందించి ప్రహరి గోడ నిర్మాణ చేపట్టవలసిన అవసరం ఎంతైనావుందనీ పాఠశాలలో చదువుతున్న బాలికల తల్లిదండ్రులు, విద్యార్థిసంఘాల నాయకులు కోరుతున్నారు.

## గ్రామ పంచాయితీలలో సొంత ఆదాయ వనరులు పెంపొందించుకోవడంపై శిక్షణ

**పగిడ్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయం వనరులు పెంపొందించుకోవడంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మొదటి రోజు ప్రారంభమైంది. శిక్షకులు పి.చంద్రశేఖర్, అరవింబాబు ఆచారి గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరులు ఏవిధంగా పెంపొందించుకోవడంపై శిక్షణ సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, డిజిటల్ అసిస్టెంట్‌లకు శిక్షణ చ్చారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, పాత ముచ్చుమర్రి సర్పంచ్ ఆంజనేయులు, సంకిరేణిపల్లె సర్పంచ్ యర్రం ప్రభాకరెడ్డి, ప్రాతకోట సర్పంచ్ పిట్టల శేషమ్మ, లక్ష్మాపురం సర్పంచ్ సిరిగిరి సుజాత, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. బుధవారం కూడాను శిక్షణా కార్యక్రమ ఉంటుందనీ శిక్షకులు పి.చంద్రశేఖర్, అరవింబాబు ఆచారి తెలిపారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**తుగ్గలి, అక్టోబరు 7, ప్రభాతవార్త :**



పరమ పవిత్రమైన రామాయాణాన్ని ప్రపంచానికి వరంగాఆ అంధించడంతో పాటు సామరస్యం,ప్రేమ,త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని మహర్షి వాల్మీకి చూరగొన్నారని డిప్యూటి తహసిల్దార్ సుదర్శన్ అన్నారు, మంగళవారం తుగ్గలి,జొన్నగిరి,రాతన,పగిడిరాయి గ్రామాలతో పాటు స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వాల్మీకి సోదరులు, అధికారులు వాల్మీకి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు మానవతా విలువలను ఉన్నతమైన అంశాలనుప రామాయణం అడుగుఅడుగున మనకు భోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గొప్పగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.వెంకట్రాముడు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాముడు, వీఆర్వోలు రంగన్న,నాగేంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**వెల్దుర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**



మండలంలోని వెల్దుర్తి, ఎస్.బోయిన పల్లి, మల్లెపల్లి, రామళ్లకోట గ్రామాల్లో మంగళవారం ఆదికవి రామాయణం రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆయా గ్రామాల వాల్మీకి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో వాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వి.యం.గోపినాథ్‌నాయుడు అధ్యక్షతన వాల్మీకి నాయకులతో కలిసి వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకున్నారు.స్థానిక పాతబస్టాండ్‌లో ఉన్న వాల్మీకి విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామయణంతో మానవాళికి ధర్మ ధర్మాలు, ప్రేమ, అప్యాయతలు,భారతదేశ సంస్కృతి సంప్రాదాయాలు చాటిచెప్పారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పి గద్దెనెక్కిన రాజకీయపార్టీల నాయకులు ఏరు దాటాక తెప్ప తగలేసి నట్లు చేశారన్నారు.ఇక మోసపోవడానికి తాము సిద్దంగా లేమన్నారు.రాబోయే వాల్మీకి జయంతిలోగా వాల్మీకి బోయలను ఎస్టీల జాబితాలోకి చేర్చకపోతే ఉద్యమబాట తప్పదన్నారు. వాల్మీకీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వి.యం.గోపినాథ్‌నాయుడు,నాయకులు మల్లికార్జున నాయుడు, పూల రాముడు, రామచంద్రనాయుడు, బోయపాటిశీను, హరిసింహానాయుడు, నాగన్న, ప్రతాప్‌నాయుడు, వెంకట్ నాయుడు, వెంకటేష్, జగన్, హరి, రమణ, అఖిల్, అంజు పాల్గొన్నారు.

## బోయినపల్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన నర్సింగ్ కాంతారెడ్డి

**వెల్దుర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**

మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గ్యాస్ లీక్ అయిన ప్రమాదంలో భార్య,భర్త,ఇద్దరు పిల్లలు తీవ్రగాయాలతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న గ్రామపెద్దలు,మాజీ సొసైటీ అధ్యక్షులు నర్సింగ్ కాంతారెడ్డి మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులైన బండ నాగరాజు,సువర్ణ,చిన్నారులు అనిల్,చరణ్‌లను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన వైద్యులను కోరారు.తన వంతుగా ఆ కుటుంబానికి వైద్యసేవలకై ఆర్థికసహాయాన్ని (నగదు) అందజేశారు. ప్రభుత్వం, గ్యాస్ కంపెనీ నుంచి వచ్చే ప్రయోజనాలు బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ప్రమాదం జరిగిన విషయాన్ని ఆదివారం రాత్రి తెలుసుకున్న గ్రామపెద్దలు కాంతారెడ్డి సహాయకచర్యలకై తాను ఆ సమయంలో గ్రామంలో లేకపోయిన తన వారిని పంపి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టారు.

## ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుషం

**బనగానపల్లె, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**



ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఒక నా ్యయవాది షూ విసిరి దాడిచేయడానికి ప్రయత్నించడం దేశానికే ఒక అవమానమని మాల మహా నాడు వర్కింగ్ ప్రసిడెంట్ దస్తగిరి అన్నారు. జరిగిన సంఘనను ఆయన తీవ్రంగా ఖండిచారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో దస్తగిరి మాట్లాడుతూ సాక్షాత్తు సుప్రీంకోర్డు న్యాయమూర్తిపై బూట్‌తో దాడిచేయడం హేయమైన చర్య అని ఈరోజు చీకటి రోజు అన్నారు. ఇలాంటి చర ్యలు జరగకుండా తక్షణమే కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయమూర్తిపై జరిగిన దాడిని రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరగణించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు,బనగానపల్లె మండల అధ్యక్షులు కె శివుడు తదితరులు పాల్గొన్నారు.

## కురువల అభివృద్ధి కోసం కృషి చేయాలి

**: మంత్రి సవితమ్మను కలిసిన జిల్లా కురువ సంఘం నాయకులు**

**కర్నూలు, అక్టోబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:**



మంత్రి సవితమ్మను మంగళవారం ఉదయం కర్నూలులో జిల్లాకురువ సంఘము నాయకులు కలిసి శాలువాతో సత్కరించి బోకే అందజేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిఎం. కె. రంగస్వామి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, బి.వేంకటేశ్వర్లునగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు జిల్లా కోశాధికారి కె. సి. నాగన్న అల్లూరు వేంకటేశ్వర్లు, ఓ.పుల్లన్న తదితరులు ఉన్నారు. వారు మంత్రితో మాట్లాడుతూ గోర్రేలు మేకలకు ఉచిత ఇన్సూరెన్స్,90 శాతం సబ్సిడీపై గొర్రెల మేకల కొనుగోలు కు ఇవ్వాలని రాష్ట్రంలోనే ప్రధాన దేవాలయాలైన తిరుపతి, అహోబిలం,విజయవాడ తదితర పట్టణాల్లో కనకదాసు భవనాలు నిర్మించాలని కోరారు. పై విషయంను సిఎం చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోకె. మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- టిడిపి మండల అధ్యక్షుడు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి**

**బండిఆత్మకూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**



పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని టిడిపి మండల అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పరమటూరు, బోదనం గ్రామాల్లో సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్టీ తగ్గింపుతో పేదలకు బడుగు బలహీనవర్గాలకు మేలు జరుగుతుందన్నారు. పేద మధ్యతరగతి చిన్న సన్నకారు రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిర ంతరం కృసిచేస్తుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గ ఎమె ్మల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికోసం మండలానికి రూ.4 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి నేరవేస్తున్నారన్నారు. ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు వారి ఖాతాలో జమచేశామన్నారు. శ్రీశైలం దేవస్థానాన్ని భారతదేశంలోనే రెండవ అతిపెద్ద క్షేత్రంగా తీరి ్చదిద్దుతామని ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి తెలిపారు. అనంతరం సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డి పరమటూరు సహకార సంఘం చైర్మన్ సాయిబాబా రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఒడ్డు పరమేశ్వర్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్, ఆవుల నాయుడు, మంగలి గోపాల్, బోధనం టిడిపి నాయకులు శీలం నందకుమార్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, బాలకృష్ణ, నూర్ బాష, మహబూబ్ బాషా, గోకారి, భాస్కర్, పరమేశ్వర్‌రెడ్డి, చంద్రమౌళీశ్వరప్ప, మౌలాలి, టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనా ్నరు.

## ఆసుపత్రిలో ఆశా డే కార్యక్రమం

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 7, ప్రభాతార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో ఆశా డే సందర్భంగా ఏఐటియుసి యూనియన్ సెక్రెటరీ వడ్డె మహేష్ ప్రభుత్వ ఆసుపత్రివద్దకు వెళ్ళి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వడ్డె మహేష్‌మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బెలుం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ వెంకటలక్ష్మీ చనిపోవడం జరిగింది. ఆమె స్థానంలో ఆమె పోస్టును ఆమె కుమార్తెకు ఇవ్వాలని నంద్యాల జిల్లా డిఎంహెచ్‌ఓను ఏఐటియుసి నాయకులు కోరారు. సానుకూలంగా డిఎంహెచ్‌ఓ స్పందించినట్లు తెలిపారు. పనిలేకున్నా ఆశా వర్కర్లను సచివాలయం వద్దకు పిలుస్తున్నారని పని వుంటినే ఆశా వర్కర్లను పిలవాలని డిహెచ్‌ఎంఓకు తెలిపినట్లు పేర్కొన్నారు.

## పదిలో మెరిసిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

**మద్దికెర, అక్టోబరు 7, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలో హరిజనుల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం తహసీల్దార్ గుండాల నాయక్, ఎంపీడీఓ కొండయ్య, ఎస్ఐ విజయ్‌నాయక్, ఎంఈఓ రంగస్వామి కలిసి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిజనుల్లో విద్యను ప్రోత్సహించడానికి తిమ్మయ్యసేవా సంస్థ ద్వారా ఎమ్మార్పీఎస్ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముందుకు రావడం ఎంతో సంతోషకరమన్నారు. పారా రాఘవేంద్ర, ఏళ్లిపోగుల భూషణ, వివిధ ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రామళ్లకోట హైస్కూల్‌లో జిఎస్టీపై అవగాహన

**వెల్దుర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**



మండలంలోని రామళ్లకోట హైస్కూల్, ఉర్దు పాఠశాలలో మంగళవారం ఎంఇఓ-1 ఇందిర జిఎస్టీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఇందిర ఉపాధ్యాయులకు,విద్యార్థులకు జిఎస్టీ తగ్గించడం వల్ల కలిగిన లాభాలను వివరించారు. పాఠశాల్లో రికార్డులు, హాజరు శాతాన్ని పరిశీలించారు. వంట ఏజెన్సీ వారికి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి తప్పనిసరిగా మెనూ పాటించాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలి

**ఆత్మకూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**



ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం చెల్లించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్, ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శాంతి, భారతిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఆశాల సమస్యలు పరిష్కరించాలని వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు, గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. కానీ కనీస వేతనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సెలవులు అమలు కావడం లేదని చెప్పారు. ఆశా వర్కర్స్ మరణించిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఆశా వర్కర్స్ రిక్యూర్మెంట్ రాజకీయ జోక్యం లేకుండా జరగాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాలకు వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, ఆపర్ణ, నాగలక్ష్మిబాయి, విజయలక్ష్మి, జానకి, లక్ష్మిదేవి, తదితరులు పాల్గోన్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శం

**- టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య**

**కౌతాళం రూరల్, అక్టోబరు 7, ప్రభాతవార్త :**



వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. మండలకేంద్రమైన కౌతాళంలో మంగళవారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ సాధనకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందన్నారు. ప్రపంచానికి పవిత్ర రామాయణాన్ని కానుకగా ఇచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. మనిషి నడవడిక, మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన దివ్య చరిత్ర రామాయణ గ్రంథమని, రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్లు అల్లూరి వెంకటపతిరాజు, బోయ మారెప్ప, సొద్రి బసవరాజు, తెలుగు యువత సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, రామలింగ, చంద్రన్న, రాజానంద్, గిరి, లక్కీ, గోవిందు, అయ్యప్ప, ఈరన్న, గట్టూరు ఉసేని, నరసన్న, బసవరాజు, శంకర్, భీమ, నరసింహ, గొట్టయ్య, కృష్ణ, గురు, భీమ, అంజి, నాగరాజు, శ్రీధర్‌చౌదరి, వాల్మీకి కుల బంధువులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**



మండలంలోని సింగవరం, సంతజూటూరు, పరమటూరు, ఏ కోడూరు గ్రామాల్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకులు నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. శింగవరం వాల్మీకి జయంతి వేడుకలకు టిడిపి మండల అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలు ప్రారంభించారు. ఈసందర ్భంగా వాల్మీకి సోదరులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికి తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది ప్రశ్చాతాపంతో సద్గునమార్గం వైపు మళ్లారన్నారు. సద్గుణ బోధన ద్వారా మహానుభావుడిగా మారి మాకందరికి ఆదర్శప్రాయమైన రామాయణం గ్రంధాన్ని రచించారన్నారు. మన మనసు మారితే ఏవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని కోరారు. అనంతరం శింగవరం గ్రామంలో వాల్మీకి మణికంఠ నాయుడు అధ్వర్యంలో వాల్మీకి చిత్రపటంతో డప్పువాయిద్యాలు కోలాటాల మధ్య చిత్రపటాన్ని ఊరేగిస్తు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అశేశ్వరుడు, లింగస్వామి, కేశవ, సాయి కుమార్, అయ్యన్న, నారాయణ, రామసుబ్బయ్య, రాజు, వెంకటస్వామి, రమణ, శ్రీను, పరమటూరు శేఖర్, రిటైర్డు విఆర్వో పెద్ద వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## యాగంటి ఆలయంలో హుండి లెక్కింపు

**బనగానపల్లె, అక్టోబర్ 7, ప్రభాతవార్త ః**



బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 10న 9 గంటల నుండి దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండి లెకి ంపు జరుగునని యావన్మంది భక్తులకు తెలియజరిగిందని అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి పాండురంగారెడ్డి తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో పవన్ గోపాల్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మీర్జాపురం, కనకా ద్రిపల్లె వివిధ గ్రామాల్లో వాల్మీకి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## టీడీపీ కార్యకర్త భౌతికాయానికి నివాళి

**మంత్రాలయం, అక్టోబరు 7, ప్రభాతవార్త;**



మంత్రాలయం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఈడిగ అంపయ్య కుమారుడు ఈడిగ గుర్రాజు మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షులు పన్నాగ వెంకటేష్‌స్వామి వారి ఇంటికి వెళ్ళ గుర్రాజ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురురాజ కుటుంబానికి టీడీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం అంత్యక్రియలకు రూ.5 వేలు నగదు అందజేశారు. వారితోపాటు స్కూల్ చైర్మన్ గనేకంటి గుర్రాజు, కర్నూలు జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ వట్టప్ప, నరసింహ, వార్డు మెంబర్ చిన్నభీమ, టీడీపీ నాయకులు వట్టెప్ప, సుంకప్ప, సున్నం రఘు, రామకృష్ణలు బాధితా కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పించారు.

# కౌన్సిలింగ్ లేకుండా నంద్యాల జిల్లా నుండి కర్నూలు జిల్లాకు బదిలీ

**పగిడ్యాల, అక్టోబరు 7, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1396 మంది అందులో నంద్యాల జిల్లాలో బహుళప్రయోజన విస్తరణాధికారులు (ఎంపీఈఓ)లు 171మంది, నందికొట్కూరుని యోజకవర్గ పరిధిలో 46 మంది పగిడ్యాల మండలంలో 5 మంది పనిచేస్తున్నారు. ఎంపీఈఓలకు 6నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. తక్కువ జీతంతో కుటుంబాన్ని పోషించలేకపోతున్నామనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం 2015లో బహుళప్రయోజర విస్తరణాధికారులుగా రూ.8000లు వేతనంతో (ఎంపిఈఓల)ను నియమించడం జరిగింది. వారి సేవలను దృష్టిలో వుంచుకుని 2017లో వీరికి రూ. 12000లు




వేతనం పెంచడం జరిగింది. ఏ గ్రేడ్ వచ్చిన వారికి రూ. 3000లు ఇన్సెంటివ్ ఇస్తున్నారు. జీవితంలో పర్మనెంట్ చేస్తారనే ఆశతో పిజీలు చేసిన విద్యావంతులైన యువతీ, యువకులు 10యేళ్ల నుండి వ్యవసాయశాఖలో పనిచేస్తువస్తున్నారు. అయితే " ముల్గే నక్కపై తాటికాయపడ్డ చందంగా "చాలి చాలిన జీతాలతో విదులు నిర్వహిస్తున్న ఎంపిఈఓలకు నంద్యాల జిల్లా నుండి కర్నూలు జిల్లాలోని అలూరు, కొసగి, కౌతాళం, హాలర్వి ప్రాంతాలకు 32మందిని బదిలీ చేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కడప, చిత్తూరు జిల్లాలలో ఎంపిఈఓలను కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేశారు. అయితే నంద్యాల జిల్లా నుండి కర్నూలు జిల్లాలోని సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం పట్ల ఎంపిఈఓలు విచారం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లా జెడి మాత్రం ఎంపిఈఓలు వచ్చి విదులలోకి చేరాలనీ ఆదేశాలు జారీచేస్తున్నారనీ వాపోతున్నారు. కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేసివుంటే బాగుండుననీ ఎంపిఈఓలు పేర్కొంటున్నారు. మానవతా దృక్పథంలో ఆలోచించి ఎంపిఈఓలకు పెండింగ్‌లో ఉన్న 6నెలల జీతాలు మంజూరు చేయాలనీ సంఘం నాయకులు కోరుతున్నారు.

## బారత ప్రదానన్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య

**కోవెలకుంట్ల, అక్టోబరు 7,ప్రభాతవార్త :** బారత సుప్రింకోర్టు ప్రదాన న్యామూర్తి బి.అర్ గవాయ్ గారిపై దాడి చేయము హేయమైన చర్యని అది పిరికిపందల చేసే హేయకృత్యమని ప్రజాసామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అద్యక్షులు జి.కరుణాకర్‌రావు, ప్రదాన కార్యదర్శి లాయరు జియల్ నరసింహులు అన్నారు. సోమవారము వారు మాట్లాడుతూ బారత దేశానికి స్వాతంత్ర మువచ్చిన తర్వాత తగంలో ఉన్నబారత ఉపఖండము లోని అనేకమైన సంస్కృతులు అచారాలు, సంప్రదాయాలు మొదలైన వాటిని కలిపి ఒక నూతన



సమభావన కలిగిన ఏకత్వముతో ఉండే నూతన ప్రజాస్వామిక దేశాన్ని నిర్మించుకోవాలని రెండు సంవత్సరాల పైబడి చర్చించి వ్రాసుకున్న టువంటి రాజ్యాంగములో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థను నిర్మాణం చేసుకున్నాము, ఈ న్యాయ వ్యవస్థకు బాతర ప్రదాన న్యాయమూర్తి శిరపస్సులాంటి వారు అలాంటి బారత ప్రదానన్యాయమూర్తిపై రాకేశ్‌కిశోరు అనే న్యాయవాది చెప్పులు విసరడమనేటువంటిదిహేయమైన చర్య అన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రజల హక్కులకు బాద్యతతో రక్షణగా ఉన్నటువంటి న్యాయ వ్యవస్థపై దాడిగా దీన్ని బావించాలి ఇటువంటి దాడులు ఎవరూ కూడా చేయకుడదు. దీనిని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ తీవ్రంగా ఖడిస్తుంది. ఈ ర్యకు పాల్పడినటు వంటి వ్యక్తిపై తీసుకోవాల్సి నటువంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటూ న్యాయవాదా వృత్తికి అతనుఅర్హుడు కాదని బావించి దీనిని చర్చించి అతను న్యాయవాదిగా కొనసాగకుండా న్యాయవాదుల పట్టికనుండి తొలగించి ఎక్కడ కూడా అతను న్యాయవాద వృత్తిలో కొనసాగకుండా చూడాల్సిందిగా సంబందిత న్యాయవాద మండలిని కోరుతున్నామని చెప్పారు. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ ఇలాంటి అసహన చర్యలను ఖండించాలని కోరారు.

## మార్కెట్‌యార్డు ఉపాధ్యక్ష బరిలో మల్లేపల్లి రంగడు..

**– పార్టీకి విధేయుడిగా మల్లేపల్లి రంగడు గుర్తింపు – పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం**

**దేవనకొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త ;** ఆలూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఉపాధ్యక్ష రేసులో దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామానికి చెందిన టీడీపీ మండల ఉపాధ్యక్షులు మల్లేపల్లి రంగడు రేసులో ఉన్నట్లు సమాచారం. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆయన తండ్రి మల్లేపల్లి సుంకన్న టీడీపీ సీనియర్‌నాయకులు కీ.శే. కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు సారథ్యంలో పార్టీకి సేవలందించారు. నాటి నుంచి టీడీపీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, ఆమె



భర్త టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆశీస్సులతో మార్కెట్‌యార్డు ఉపాధ్యక్ష రేసులో ఉన్నారు. పార్టీకి విధేయునిగా ఉంటూ గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన టీడీపీ అధిష్టానం, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్ష పదవి ఇవ్వనున్నట్లు సమాచారం.

## అక్రమ మద్యం స్వాధీనం..వ్యక్తి అరెస్ట్..

**కోసిగి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అగసనూరు గ్రామం నుండి పాత కందుకూరు గ్రామం శ్రీ రామలింగేశ్వర దేవాలయం ముఖ ద్వారం వద్ద అక్రమ మద్యం విక్రేతపై దాడి చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ భార్గవ రెడ్డి తెలిపారు.. గత కొంత కాలంగా కరణికి చెందిన హరిజన అసేని ఈ ప్రాంతంలో అక్రమ మద్యంను విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం తన సిబ్బందితో కలసి దాడులు జరపడం జరిగిందన్నారు.. ఈ దాడుల్లో 480 ఒరిజినల్ ఛాయిస్ డీలక్సు విస్కి టెట్రా ప్యాకెట్లును స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట చేసామన్నారు..స్వాధీనం చేసుకున్న ఈ మద్యం



విలువ మార్కెట్లో సుమారు రూ. 34 వేలు ఉన్నట్లు చెప్పారు..అంతేకాక దీనికి సంబందించిన బజాజ్ మోటర్ సైకిల్‌ను కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు.. ఈ దాడుల్లో ఎక్సైజ్ హెడ్ కిశోర్ కుమార్. కానిస్టేబుల్స్ మునిరంగడు, భరత్, రవికుమార్, తిక్కయ్య, పాల్గొన్నారు...

## వేముగోడు వైద్య శిబిరం ఏర్పాటు పై గ్రామస్తులు హర్షం

**కర్నూలు, అక్టోబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి :**
వేముగోడులో పూజారి వేంకట సాయినాథ్ టిడిపి గ్రామ అధ్యక్షులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గుండె జబ్బులు జనరల్ మెడిసిన్ కంటి వైద్యం గర్భిణి స్త్రీలు సమస్యలు షుగర్ బి పి వివిధ రకాల వ్యాధులకు పరిక్షలు అమిలియో



హస్పటల్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ వారి సౌజన్యంతో వేముగోడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. అదనపు వైద్యం కోసం కోంతమందిని కర్నూలుకు రావాల్సిందిగా డాక్టర్స్ సూచించారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట సాయినాథ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అమిలియో హస్పటల్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ గారికి అలాగే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం సహకారించిన కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శివన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**హాలహర్వి, అక్టోబరు 7, ప్రభాతవార్త;**
గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం సా ్థనిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి




పథంలో నడిపించడంలో సర్పంచులదే కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు ఆదాయం పెంచేవిధంగా చూడాలని ఆదేశించారు. ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయం పెంచాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం మంజూరైన నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీరు తదితర సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నాగరాజు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కొనసాగాలంటే అడవులను రక్షించాలి

**రుద్రవరం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
మానవుని మనగడ కొనసాగించాలంటే మనమందరం అడవులను రక్షించాలని చలమ రేంజ్ పరిధిలోని పెద్ద కంబలూరు సెక్షన్ అఫీసర్ కిశోర్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాటా ్లడుతూ డిప్యూటి డైరెక్టంర అనురాగ్ మీనా



ఎన్ఎస్‌టిఆర్ నంద్యాల సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, చలమ రేంజ్ అధికారి ఉదయ్ దీప్ అదేశాల మేరక వన్యప్రాణుల వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చలమరేంజ్ రుద్రవరం, శిరివెళ్ళ మండలంలోని మహాదేవపురం, యల్లావత్తుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వన్యప్రాణుల వారోత్సవాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. అడవి సమీపంలో గల గ్రామాలలోని ప్రజలకు పోస్టర్‌ల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వన్యప్రాణుల ప్రాధాన్యత అడవులు సంరక్షణ చాల అవసరమని విద్యార్థులతో గ్రామాల్లో ప్రజలతో ర్యాలీ నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో బీట్ అఫీసర్లు రామరావు, నాగప్ప, పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి దారుణం

**పత్తికొండ, అక్టోబరు 7,ప్రభాతవార్త:**
భారతదేశంలోని లైకిక దేశంలో వ్యవస్థలో దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై కోర్టులో వాదనలు జరిగే తరుణంలో డయాస్ వద్దకు ఒక న్యాయవాది షూ విసిరేసేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అదుపు చేశారని ఇది దారుణమని ఐ.ఏ.ఎల్.కర్నూలు జిల్లా అధ్యక్షుడదు ఎన్.క్రిష్ణయ్య తెలిపారు. సనాతనాన్ని కించపరిచే వారిని వదిలిపెట్టం అంటూ అరవటం ఉద్రిక్తత నెలకొందని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## విద్యుత్ స్థంబాన్ని డికొన్న టిప్పర్ - తప్పిన పెను ప్రమాదం

**పాములపాడు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
పాములపాడు గ్రామంలో మిట్టకందాలకు వెళ్లె ప్రధాన రహదారి చౌడేశ్వరీ ఆలయ సమీపంలో ఉన్న విద్యుత్ స్థంబాన్ని టిప్పర్ ఢీకొనడంతో స్థంబం ముక్కలై విరిగిపడింది. విద్యుత్‌తీగలు ఒకదానికోకటి రాసుకోవడంతో మంటలు రాసుకొన్నాయి. ఆ సమయంలో రోడ్డుపై ఏవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గ్రామ ప్రజలు దూరం నుండి చూసిన వారు ఒకరినొకరు ఊపిరిపీల్చుకున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ఆ స్థంభం స్థానంలో మరో స్థంబాన్ని ఏర్పాటు చేసి కరెంటు యధావిధిగా గ్రామానికి అందజేశారు. ఈఘటన వల్ల మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం ఆరు వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## గ్రామాల అబివృద్ధికి వనరులను సమకూర్చుకోవాలి

**– ఎంపీడిఓ**

**పాములపాడు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
గ్రామాలలో సర ్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధి కొరకు వనరులు సమకూర్చుకునే ప్రణాళిక వేసుకోవాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఎంపీడివో కార్యాలయం నందు మండలంలోని 14 గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు వనరులు



సమకూర్చుకునే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎంపీడివో చంద్రశేఖర్ సూచనలుచేశారు. నీటి పన్ను, ఇంటి పన్నులు ఇతర అవకాశాలను సద్వినియోగపరుచుకొని గ్రామాల అభివృధ్ధికి ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. పంచాఇయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహ వార్డెన్‌కు స్వచ్ఛాంధ్ర అవార్డు

**– మంత్రి టీజీ భరత్ చేతులమీదుగా అవార్డు అందుకున్న హెచ్‌డబ్ల్యూఓ సిద్ధప్ప**

**ఆదోనిలీగల్, అక్టోబరు07, ప్రభాతవార్త;**
పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ దగ్గర ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ నంబర్-1కు చెందిన వార్డెన్ సిద్ధప్పకు పరిశుభ్రత, పచ్చదనం వసతిగృహంలో అంకిత భావంతో పాటించినందుకు



ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రి టి.జి.భరత్, కలెక్టర్ డా.సిరిలు స్వచ్ఛంధ్ర అవార్డును అందజేశారు. హాస్టల్‌లో బాలుర విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వార్డెన్ సిద్ధప్ప పాటించిన నియమ, నిబంధనలు హర్షనీయమని పలువురు కొనియాడారు. పిల్లల ఆరోగ్యమే మహాభ్యాగమన్న విషయాన్ని వార్డెన్ సిద్ధప్ప తెలిపారు. ఈ అవార్డు పట్ల పలువురు వార్డెన్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## జొన్నగిరిలో హోరాహోరిగా దేశపు ఎద్దుల పోటీలు

**తుగ్గలి, అక్టోబరు 7, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని జొన్నగిరి గ్రామములో /వాల్మీకి మహర్షి జయంతి 9వ వార్షికోత్సవం సంధర్భంగా వాల్మీకి సోదరులు రాష్ట్రస్థాయి దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలను బహుమతి దాతలు పసుల హానుమన్న, చల్లా సుంకన్న, మాజీ సర్పంచ్ టీవి రమణ మనువళ్ళతో పాటు ఆగ్రామ వాల్మీకి సోదరులు ప్రత్యేక పూజలు చేసి బండలాగుడు



పోటీలను ప్రారంభిచారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నపుండి 14 జతల కాడెద్దులు రావడం జరిగింది. హోరాహోరిగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీలను తిలకించేందుకు రైతులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో మైదానం కిక్కిరిసిపోయింది. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలు, 2వ బహుమతి రూ.15వేలు, 3వ బహుమతి రూ.10 వేలను బహుమతి దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు, స్తానికులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు హాక్కుల కొరకు ఉద్యమించాలి

**జూపాడుబంగ్లా, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
ఆశా వర్కర్లు తమ హాక్కుల కోసం ఉద్యమించాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో సిఐటియు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్.ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు.



ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రాము మాట్లాడుతు గత 20 సంవత్సరాల నుంచి ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో పేదలకు, బాలింతలకు,గర్భవతులకు, చిన్న పిల్లలకు వైద్య సేవలు అంధిస్తున్నారని వారికి కనీస వేతనం అంధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు భారతి, అనసూయమ్మ, రామలక్ష్మి, విజయమ్మ పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా వాల్మీకి జయంతి

**నందవరం, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నందవరంలో స్థానిక విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ కార్యాలయంలో ఖండా కార్యదర్శి జిమకల రవికుమార్ ఆధ్వర్యంలో ఆదికవి రామాయన రచయిత వాల్మీకి జయంతి కుల మతాలకు అతీతంగా విశ్వహిందూ పరిషత్ పదాధికారులు నిర్వహించారు. ముందుగా పరమపూజ్య మహర్షి



చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రాలయం ప్రఖండ అధ్యక్షులు శ్రీ శ్రీ వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ హిందూ సంస్క ృతి యొక్క అత్యంత ముఖ్యమైన ఇతిహాసాలలో ఒకటైన రామాయణాన్ని రాసిన ప్రభావంతమైన హిందూ పండితుడు మహర్షి వాల్మీకి జన్మదినాన్ని స్మరించుకునే హిందూ మతపరమైన గొప్ప పండుగ అన్నారు. ఈ పండుగను ప్రగత్ దివస్ అని కూడ పిలుస్తారు. రామాయణంలో 24 వేల శ్లోకాలను 7 ఖండాలు కలిగిన రామాయణాన్ని రచించి 1300 సంవత్స రాల క్రితం ఈవ్యక్తి ప్రపంచానికే గొప్ప వ్యక్తి అన్నారు. శాస్త్ర పురాణాల ప్రకారం ఉత్తరాఖండలో రామునికి సీతను అప్పగించు సమయం నందు స్వయాన మహార్షి వారి యొక్క తండ్రిపేరును వాల్మీకి తండ్రి రచదాషుడు వాల్మీకి మొదటి బుక్కుడు అని ఆయన వాల్మీకం (పుట్టా) నుండి జన్మించిన వ్యక్తి కనుక ఆయన వాల్మీకి అని ప్రసిద్ధిగాంచిందన్నారు. మంత్రాలయం ప్రకండ కార్యదర్శి బి జగదీష్ , ప్రకండా గోరక్ష ప్రముఖ గోవర్ధన్ నాయుడు, కండ గోరక్ష రమేష్ , ప్రతాప్ , జిముకల శేఖర్ ,వినోద్ , నాగరాజు, దొడ్డి హేమంతు పాల్గొన్నారు..

## స్మార్ట్ కార్డుల పంపిణీ

**ప్యాపిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో మంగళవారం కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ పెద్దలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా రేషన్ ను పంపిణీ చేయడం కోసం ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ



చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వాస్తు లక్ష్మన్న, ఉపాధ్యక్షులు పెరికేటి మద్దయ్య, నంద్యాల జిల్లా వడ్డెర సంఘము గౌరవధ్యక్షులు వడ్డే ఘనమద్దయ్య, నియోజకవర్గ సెక్రటరీ, డీలర్ నారాయణ, గ్రామ ప్రధాన కార్యదర్శి రామదాసు, కార్యనిర్వాహక కార్యదర్శులు కంభం సుబ్బారాయుడు, గొల్ల రామమద్దయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మాధవరాజు, మంజుల, శ్రీను, ధను, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**కోడుమూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
శ్రీ రామాయణ రూపకర్త శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు కోడుమూరు పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా మాదిరి గానే ఈ ఏడాది కూడా ఇక్కడి



వాల్మీకీ సోదరులు భక్తి శ్రద్ధలతో మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంతా స్థానిక శ్రీ వాల్మీకి దేవాలయ సన్నిధికి వచ్చి స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి సన్నిధిలో ఉదయం నుంచి రాత్రి వరకు మహర్షి స్వామి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని వాల్మీకీ సోదరులు క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. క్రీడా పోటీలల్లో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు ప్రొత్సాహక బహుమతులను అందజేశారు. వాల్మీకీ సోదరులు బలరామ్,లాయర్ ప్రభాకర్, మహేష్ నాయుడు, నాగరాజు, మధు, రామాంజినేయులు, రాజు, బచ్చ, చంటి, పూలరాము పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 13 నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ

**ఆలూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :**
ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధి కల్పనలో భాగంగా ఈ నెల 13 నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ అంధించడానికి ఏర్పాటు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. 30 సీట్లు




మాత్రమే ఉన్న ఈ శిక్షణ కార్యక్రమంలో 13 నుండి కొత్తబ్యాచ్ ప్రారంభమవుతుందని, ఇందులో ఇంటర్,డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసి ఆసక్తి కలిగిన యువతి యువకులు ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు వీరేష్ (90100 03132) సంప్రదించాలని ఆమె తెలిపారు.

## వాల్మీకి మహార్షి అందరికి ఆదర్శం

**వెలుగోడు, అక్టోబరు 7, ప్రభాతవార్త :**
వాల్మీకి మహార్షి దేశ ప్రజలందరికి ఆదర్శమని వాల్మీకి సంఘం నాయకుడు రామనాయుడు తెలిపారు. మంగళవారం మోత్కూరు గ్రామంలో వాల్మీకి మహార్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.




ఈ సందర్భంగా సంఘం నాయకులు మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు వాల్మీకి మహర్షి మన సమాజానికి ధర్మం,నిజాయితీ సమానత్వం పాటలు నేర్పిన మహానీయుడని అన్నారు, ఆది గురువు విశ్వకవిగా రామాయణ రచయితగా ఆయన ఎంతో ఖ్యాతిని పొందారని, ప్రతి ఒక్కరు ఆయన చూపినమార్గంలో నడవాలని వక్తలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు,. లేని పక్షంలో రాష్ట్ర వాల్మీకులు ఉద్యమానికి సిద్ధం కవాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం నిర్వహించిన కబడ్డీ,కోకో, మ్యూజికల్‌చైర్స్, తదితర క్రీడల్లో ప్రతిభ కనపరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. పరమేశ్వర్‌నాయుడు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు

**గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**



గూడూరు పట్టణంలో మంగళవారం శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక వాల్మీకి దేవాలయంలో జరిగిన ఈ వేడుకలకు పట్టణంలోని వాల్మీకీ సోదరులు భారీగా తరలొచ్చి భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా స్థానిక అన్ని రాజకీయ పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంతా వేరు వేరుగా వచ్చి శ్రీ మహర్షికి విశేషంగా పూజలు గావించారు. కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జీ ఆదిమూలపు సతీష్, గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లాం, ఎల్.వెంకటేశ్వర్లు, పత్తిరంగడు, మూలగేరి రంగడు, రామాంజి నేయులు, గిడ్డయ్య, గోపాల్, రామచంద్రుడు, లక్ష్మన్న, ఈశ్వరయ్య, కాశీం, మున్నప్ప పాల్గొన్నారు.

## చింతలాయపల్లె డిఎస్పీ పర్యటన

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల పరిధిలోని చింతలాయపల్లె గ్రామంలో మంగళవారం ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్, కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబుతో కలిసి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న ఫ్యాక్షన్ విషయంలో గ్రామంలోని ఇరుపార్టీల వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఫ్యాక్షన్‌జోలికి వెళ్లకుండా వుంటే అందరు ప్రశాంతంగా జీవించవచ్చని ఫ్యాక్షన్ వదలివేయడం వల్ల మీ పిల్లల భవిష్యత్తు బాగుటుంందని ఈసందర ్భంగా తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు.

## రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి

**– మాజీ సర్పంచ్ యర్రం ప్రతాప్‌రెడ్డి**

**రుద్రవరం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం హాయాంలోనే అభివృద్ధి జరుగుతుందని రేషన్ సా ్మర్ట్‌కార్డు పంపిణి కార్యక్రమంలో టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ యర్రం ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్‌కార్డుల పంపిణిని ఆయన చేపట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనో ్న అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇందులో భాగంగానే పేదలకు కొత్తరేషన్‌కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లోగ్రామంలో మరిన్ని అభివృద్ధి కార ్యక్రమాలు చేపట్టి గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని పురోగతి అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వో వెంకటేశ్వర్లు, తెదేపా కార్యకర్తలు యు మల్లెశుడు, వెంకటరామయ్య, శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ భర్త ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు : ప్రత్యేక అధికారి వీర పాండియన్

**: రాష్ట్ర-జిల్లా అధికారుల సమన్వయంతో.. పర్యటన ఏర్పాట్లు**



**కర్నూలు, అక్టోబర్ 07, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలని ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ ఆదేశించారు. మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, విధులు కేటాయించిన అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు రాష్ట్రస్థాయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినట్లు తెలిపారు. వీరంతా గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో అనుభవం కలిగినవారని చెప్పారు. జిల్లాస్థాయిలో కూడా కలెక్టర్ సంబంధిత అధికారులకు విధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కేటాయించిన బాధ్యతలను పొరపాట్లకు తావివ్వకుండా నిర్వర్తించాలని సూచించారు. విధుల నిర్వహణలో స్పష్టత కలిగి ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులతో చర్చించి సూచనలు ఇచ్చారు. పార్కింగ్ కోసం 11 ప్రదేశాలు ఏర్పాటు చేశామని, వాటికి సంబంధించి వివిధ శాఖల అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించామని తెలిపారు. ఇతర జిల్లాల నుండి తెప్పించిన జెసిబీలతో పార్కింగ్ ప్రాంతాల్లో లెవెలింగ్, బుష్ క్లియరెన్స్ వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వివిఐపీలకు, వీఐపీలకు గ్రీన్ రూమ్ ఏర్పాట్లను పర్యవేక్షించమని జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించమని ఆదోని సబ్ కలెక్టర్‌కు ఆదేశించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తదితర వీఐపీల కాన్వాయ్ వాహనాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిటిసీకి ఆదేశించారు. ప్రజల రాకపోకల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. అదేవిధంగా, సేఫ్ రూమ్, స్పెషలిస్ట్ డాక్టర్లు, మెడికల్ టీమ్స్, అంబులెన్స్ ఏర్పాట్లు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సూపరింటెండెంట్, డీఎంహెచ్వోలను ఆదేశించారు. సభకు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజన వసతి, పారిశుధ్యం, హెలిప్యాడ్ నిర్మాణం, విద్యుత్ సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడీ స్క్రీన్‌లు, కంట్రోల్ రూమ్‌లు వంటి అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, హౌసింగ్ పీడీ చిరంజీవి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్వో శాంతి కళ, డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, డిపిఓ భాస్కర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, డిటిసి శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం, సాయంత్రం జిల్లా కలెక్టర్ నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ప్రాంగణాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న బహిరంగ సభ ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

# ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భద్రత చర్యలపై సమీక్ష..



**శ్రీశైలం అక్టోబర్ 07 ప్రభాతవార్త:**
ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ।బిఔ ఆర్.కె రవికృష్ణ ।శిళీ గారి ఆధ్వర్యంలో శ్రీశైలంలోని పరిపాలన విభాగం నందు గల మీటింగ్ హాల్ నందు భద్రత ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్స్, రూట్ బందోబస్తు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవలసిన చర్యలు, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిన పికెట్లు మరియు చెక్ పోస్ట్ లు మరియు ప్రధానమంత్రి గారు పర్యటించే ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టంగా నిర్వహించేలా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.కె రవికిష్ణ గారితో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారు, గ్రేహౌండ్స్ డిఐజి బాపూజీ గారు, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ ,ప్రకాశం ఎస్పీ హర్షవర్ధన్ రాజు ,డిజిపి ఆఫీస్ అధిరాజ్ సింగ్ సింగ్ రాణా, ఈ జీ అశోక్ కుమార్, సిఐడి ఎస్పి శ్రీధర్ రావు, అదనపు ఎస్పీ యుగంధర బాబు, ఆత్మకూరు డిఎస్పి రాంజీనాయక్, శ్రీశైలం సీఐ ప్రసాదరావు నంద్యాల జిల్లా సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం లారీ పట్టివేత..



**ప్యాపిలి అక్టోబర్ 7ప్రభాతవార్త:**
మండలంలోని జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని శిగరమాను వద్ద నలభై టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని మంగళవారం సివిల్ సప్లై అధికారులు పట్టుకోని జలదుర్గం పోలీసుస్టేషన్ కు తరలించారు.లారీ బేతంచెర్లకు చెందినదిగా గుర్తించారు. బనగానపల్లెకు చెందిన ఒక వ్యాపారి రేషన్ బియ్యంను తరలిస్తున్నట్లు సమాచారం. లారీలో రేషన్ బియ్యంను తరలిస్తున్నారన్న సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి లారీని పట్టుకుని జలదుర్గం పోలీసుస్టేషన్ కు తరలించారు. స్వాదీనం చేసుకున్న బియ్యాన్ని అధికారులు గోడౌన్ కు తరలించారు..

# క్యూఆర్ కోడ్ అధారితకొత్త "స్మార్ట్" రేషన్ కార్డులు పంపిణీ చేసిన - బైరెడ్డి శబరి



**పగిడ్యాల, అక్టోబరు 7, ప్రభాతవార్త**
నంద్యాల పార్లమెంటు సభ్యురాలు పార్లమెంటు టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం సాయంత్రం కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, వనములపాడు గ్రామాలలో క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త "స్మార్ట్"రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి వచ్చిన సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు సచివాలయ సిబ్బంది దుశ్శాలువాలు కప్పి పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు. ముందుగా కొత్త ముచ్చుమర్రి గ్రామంలో ఉమ్మడి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ 887 కార్డులను ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి చేతులమీదుగా వినియోగదారులకు డిప్యూటీ తహశీల్దార్ మురళీ మోహన్ ఆర్ఐ రంగారెడ్డి పంపిణీ చేయించారు. అనంతరం పాత ముచ్చుమర్రిలో 882 కార్డులను, వనములపాడులో క్యూఆర్ కోడ్ కొత్త స్మార్ట్ 181 కార్డులను ఎంపి చేతులమీదుగా పంపిణీ చేయించారు. ఈ సందర ్బగా డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్ వినియోగదారుల పేర్లను పిలువగానే వచ్చినవారికి కార్డులను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో పాత ముచ్చుమర్రి గ్రామసచివాలయం వద్ద బి.శబరి పేరు పిలువగానే ఎంపి తనకు కార్డు వుందా అనీ అనడంతో ఒక్కసారి అందరు అశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే బి. శబరి అనే మహిళ రావడంతో ఎంపి బైరెడ్డి శబరి అమెకు క్యూఆర్ కోడ్ ఆధారిత కార్డును అందజేశారు. రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి ,ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి, బైరెడ్డి భారతి దంపతులకు బైరెడ్డి శబరి జన్మించడం జరిగింది. అయితే అదేగ్రామంలో బైరెడ్డి కుబుంబముమీద ఉన్న అభిమానతో బైరెడ్డి శబరమ్మ పేరును తనకూతురుకు బి.శబరి అని పేరు పెట్టుకోవడం జరిగిందనీ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి నాయకులు కాటం వెంకట్రామిరెడ్డి, డాక్టర్ కరీంభాష, మాజీ జెడ్పీటిసి నాగేశ్వరరావు, గుణశేఖరెడ్డి, స్వామిరెడ్డి, జనార్ధనగౌడు, మిడుతూరు అయ్యపురెడ్డి, విఆర్ఓ రాఘవేంద్ర, విఆర్ఏలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సుంకులమ్మఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపి డాక్టర్ బైరెడ్డిశబరి**
ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న జంబులమ్మ, పరుశరాముడు ఆలలయం సందర్శించిన ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. పాత ముచ్చుమర్రిలో వాల్మీకి, ఈశ్వరాలయం, ఎల్లాలలని ఆంజనేయస్వామి అలయం, సందర్శించి పూజలు చేశారు.ఎంపి బైరెడ్డి శబరి గ్రామాల్లో పర్యటనకు వచ్చిన సందర్బ:గా నూతనంగా ఎస్ఐ బాధ్యతలు చేపట్గిటన కె.నరేంద్ర, ఎఎస్ఐ శేషయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి సంవత్సరం అక్టోబర్ ఒకటో తేదీ వయోవృద్ధుల దినోత్సవం



**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త :**
కర్నూలు సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రైస్ ఫాతిమా మంగళవారం నాడు అక్టోబర్ 1 న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏడవ తారీఖున మంగళవారం కర్నూలు నందు గల జిల్లా హార్టికల్చర్ మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన సదస్సు కు ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా కో ఆర్డినేటర్ హాస్పటల్ సర్వీసెస్ జఫ్రుల్లా హాజరయ్యారు. గౌరవ జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్య దర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపబడుతున్న దని తెలిపారు. ఆర్థికంగా స్థిరమైన వారు కూడా కుటుంబ నిర్లక్ష్యం, పిల్లల నిరాదరణ, ఆస్తుల కోసం వేధింపులు, శారీరక బలహీనతను ఆసరాగా చేసుకున్న దాడులు వంటి బాధాకర పరిస్థితులు ఎదుర్కొంటున్నా రన్నారు. అయితే వృద్ధులను ఆదుకోవడానికి అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ చట్టం (2007) ప్రకారం వృద్ధులకు నెలవారీ జీవన భృతి కల్పించే అధికారం. వారి పోషణ విస్మరించిన వారిపై జరిమానా, జైలుశిక్ష కలవని తెలిపారు. వృద్ధుల ఆస్తి మీద హక్కు తీసుకుని తరువాత వారిని నిర్లక్ష్యం చేసిన వారసులకి ఆ ఆస్తి మీద హక్కు రద్దు చేసే అధికారం కలదని తెలిపారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి ఆర్ పి సి) - సెక్షన్ 125 క్రిం ద తల్లిదండ్రులు కోర్టులో కేసు వేసి పిల్లల నుండి జీవనభృతి పొందే అవకాశం కలదని తెలిపారు. న్యాయ చట్టపరమైన సమస్యలు ఉంటే న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించి ఉచితంగా న్యాయాన్ని పొందవచ్చునని తెలిపారు. వృద్ధులకు ఎవరికైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జడ్జి వృద్ధులకు సంక్షేమ శాఖ వారి నుండి అందించిన బెడ్ షీట్లను అందజేశారు.

# అహార భద్రతను బలోపేతము చేసేందుకే స్మార్ట్‌రేషన్ కార్డులు



**నంద్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**
పేదల కోసం అందించే రేషన్ లో అహార భద్రతను బలోపేతము చేసేందుకే స్మార్ట్‌రేషన్ కార్డులు ఉపయోగపడతాయని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి యన్‌యండిఫిరోజ్ అన్నారు. సోమవారము జిల్లాకేంద్రములో ని 14వవార్డులో స్మార్ట్ రేషన్ కార్డులను అయన పేదలకు అందించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ క్యుఅర్ అదారిత స్మార్ట్ రేషన్ కార్డులు సొరసరఫరా వ్యవస్థలో పూర్తి స్థాయి పాదర్శకతను తీసుకుని వస్తాయన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానము ద్వారా నిత్యావసర సరుకులు సరళంగా నేరుగా ఎవరికి ఇబ్బందులు లేకుండా లబిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటుఅబివృద్దిపనులను సమర్థవంతముగా సమయానికే చేపడుతుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అహార భద్రతను బలోపేతము చేస్తాయన్నారు. భవిషత్తులో ప్రతి లబ్దిదారుడు సులభంగా తన కార్డు ద్వారా సరుకులు పొందేలా కూటమి ప్రభుత్వం సాంకేతికతను మరింత విస్తరిస్తుందని తెలిసారు.

# మంత్రి యన్‌యండి ఫరూక్‌ను కలసిన శ్రీశైలం డైరెక్టరు



**నంద్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**
శ్రీశైలం దేవస్థానము డైరెక్టరుగా నియమితులైన సింధూశ్రీ సోమవారము రాష్ట్ర న్యాయమస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్ఛ అందించారు. నంద్యాల పట్టణంలోని ప్రముఖ జగన్‌హస్పటల్ అదినేత డాక్టరు జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి, డాక్టరు సింధూశ్రీ తన కుంటుంబ సభ్యులతో కలిసి మంత్రి కార్యాలయం మర్యాద పూర్వకముగా కలిశారు. ఈసంద ర్భముగా శ్రీశైలం దేవస్థానము డైరెక్టర్లు నియోజక వర్గంనుండి డైరెక్టరుగా అవకాశము కల్పించినందుకు కూటమి ప్రభుత్వంకు అలాగే మంత్రి ఫరూక్ హృదయపూర్వక దన్యావాదలు తెలిపారు. అనంతరము మంత్రి మాట్లాడుతూ పవిత్ర శ్రీశైలం దేవస్థానము అద్యాత్మికంగా సాంస్కృతికంగా అపారమైన ప్రాదాన్యత కలిగిన పవిత్ర స్థలమని అటువంటి గొప్ప ప్రాశస్త్యం కలిగిన దేవస్థాన సమగ్ర అభివృద్ధికి యాత్రికుల సౌకర్యాలు మరియు భక్తులకు అందించే సేవల మెరుగుదల దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనితెలిపారు. శ్రీశైలం దేవస్థానము బోర్డులో సభ్యరాలుగా చయోటు సంపాదించుకున్న డాక్టరు సింధూశ్రీ సేవలు ప్రజాహితానికి మహిళా సాదికార తోడ్పాడటమే కాకుండా శ్రీశైలం క్షేత్ర అబివృద్ధికి దోహదము చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టరు అనీల్‌కుమార్, డాక్టరు జగన్‌మోహన్‌రెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోసిగిలో భారీ చోరీ..!

**- ఆరు తులాల బంగారం. కేజి వెండి, రూ.లక్ష దోచుకెళ్లారు..**
**- పోలీసుల విచారణ..కేసు నమోదు..**



**కోసిగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**
కోసిగి పట్టణంలో భారీ చోరీ జరిగింది.. ఇంటికి తాళం వెసి వెళ్లిన వారి ఇళ్లపై గురి పెట్టి ఇంటిలోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాను పగులగొట్టి దోచుకెళ్లారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. కోసిగి పట్టణంలోని సాయిబాబా నగర్ ఉరుకుంద రోడ్డులో నివాసం ఉంటున్న మధు కుమార్, కళావతిలు నివాసం ఉంటున్నారు..కాగా వీరు చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు.. కాగా పక్క మండలమైన కౌతాళంలో తమ సమీప బందువుల ఇంటికి వెళ్లారు..సాయంత్రం వెళ్లి తిరిగి మరుసటి రోజు వచ్చారు.. వచ్చి చూడగా ఇంట్లో బీరువా తెరిచి ఉండడంలో పాటు అందులో ఉండే బట్టలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.. వెంటనే బీరువాలో వెతికి చూడగా అందులో దాచిన ఆరు తులాల బంగారం, లక్షరూపాయలు నగదు, కిలో వెండిని దొంగలు ఎత్తుకెళ్లనట్లు తెలుసుకుని బావురమన్నారు.. దీంతో విషయాన్ని పోలీసులకు తెలపగా పోలీసులు వచ్చ దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని వాకాబు చేసారు.. అయితే ఎక్కడ కూడా సరైన సమాచారం దొరకలేదు.. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

# తుమ్మలపెంట గ్రామంలో మహిళ ఆత్మహత్యయత్నం



**కొలిమిగుండ్ల, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో గ్రామానికి చెందిన పల్లె స్వాతి (27) భర్త పల్లె యేసుదాసు ఆమె కుటుంబ కలహాలు మనసులో పెట్టుకొని రంగుల్లో కలిపే టిన్నర్‌ను తన ఒంటిపై పోసుకొని ఆత్మహత్యయత్నం చేసింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తుమ ్మలపెంట గ్రామాని ్ని సందర్శించి బాధితురాలి ఆత్మహత్యయత్నం కారణాలపై విచారణ చేపట్టారు. ప్రస్తుతం బాధితురాలు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతున్నట్లు సిఐ రమేష్‌బాబు తెలిపారు.

# కురువల ఆరాధ్య దైవం.. భక్త కనకదాస్

**- వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్**



**హొళగుంద, అక్టోబరు07, ప్రభాతవార్త;**
కురువల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు అని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలకేంద్రమైన హొళగుందలోని కడ్లేమాగి గ్రామానికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్, శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కురువలు ఐక్యంగా హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని విద్యావంతులను తీర్చిదిద్దాలన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కురువలు విద్య, వైద్యం, ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, ముద్దటమాగి గర్జప్ప, శేషప్ప, మార్లమడికి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవదిలోనే.. తప్పిపోయిన అమ్మాయి ఆచూకి..

**: ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో 10గంటల వ్యవధిలోనే కేసు చేదింపు**
**: సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్ సేవలు విస్తృతం**
**: నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో చేదించిన కేసు**

**ఆత్మకూరు, అక్టోబర్07, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లాలో ప్రజలకు ఫ్రేండ్లి పోలీస్ సేవలను విస్తృతంగా కొనసాగించే విదంగా సాంకేతిక పరిజా ్ఞనంతో తప్పిపోయిన కేసులను గంటల వ్యవదిలోనే చేదించి మరోసారి మహిళలకు రక్షణ కల్పించే విదంగా పోలీసు ఉన్నారని సమాజానికి గుర్తు చేశారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో 10గంటల వ్యవధిలోనే ఇద్దరు అమ్మాయిల ఆచూకిని చేదించి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి రాధ అనే మహిళ ఆత్మకూరు పట్టణానికి చెందిన రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఆమె ఉదయం 10గంటల నుంచి ఇంటి దగ్గర నుంచి బ్యాంకుకు వెళ్లి తిరిగి 12గంటల సమయంలో ఇంటికి వచ్చే సరికి తన కూతురు కేదారేశ్వరి వయసు 16సంవత్సరాలు తన మేనకోడలు మంజుల వయస్సు 14 సంవత్సరాలు ఇంటి దగ్గర కనిపించడం లేదని ఫోన్ ద్వారా 100 నెంబరుకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో అర్బన్ సిఐ రాము రంగంలోకి దిగి ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ సీసీ కెమెరాలు పరిశీలించి వారు చెప్పిన అనుమానిత వ్యక్తి పోన్ లోకేషన్ మేరకు నందికొట్కూరు ఆర్‌టిసి బస్టాండ్‌లో తనీఖీ చేయడం జరిగింది. కర్నూలు రైల్వే స్టేషన్ నందు డోన్‌కు వెళ్లారనే అనుమానంతో డోన్ టౌన్ రైల్వే స్టేషన్ సిఐకి తెలియజేయడం జరిగిందన్నారు. రాధ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి తప్పిపోయిన బాలికలను ఆచూకి కోసం పోలీసులు అన్వేషించడం ప్రారంభించారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రాత్రి 11గంటలకు హైద్రబాద్ బస్టాండ్‌లో ఉన్నారని తెలిసింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన కొందరు హైద్రబాద్‌లో పనిచేస్తున్న వారితో మాట్లాడి వారిని వెంటనే బస్టాండ్‌కు వెళ్లమని చెప్పగా హైద్రబాద్ బస్టాండ్‌లో బాలిక ఆచూకి కనిపించింది. ఆత్మకూరు పోలీసు స్టేషన్‌కు తీసుకోని వచ్చి తప్పిపోయిన బాలకను అర్బన్ సిఐ రాము సమక్షంలో బాలిక ఇచ్చిన సేటిమెంట్ రికార్డు చేసి తల్లిదండ్రులకు బాలికలను అప్పగించడం జరిగిందన్నారు. ఇద్దరు బాలికలను గంటల వ్యవదిలోనే హైద్రబాద్‌లో గుర్తించి పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడంతో పోలీసులకు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తప్పిపోయిన బాలికలను గంటల వ్యవదిలోనే కనిపెట్టిన అర్బన్ సిఐ రామును జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# ఘనంగా వాల్మీకి జయంతి

**- ప్రతిఒక్కరూ వాల్మీకి అడుగుజాడల్లో నడవాలి**
**- ఎమ్మెల్యే విరుపాక్షి**



**హొలహర్వి, అక్టోబరు07, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొలహర్విలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వాల్మీకి జయంతి వేడుకలకు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కేవలం వాల్మీకులకు మాత్రమే దేవుడు కాదని, అందరికీ దేవుడని కొనియాడారు. భారతదేశానికి రామాయణం పరిచయం చేసిన మహానుభావుడని తెలిపారు. ప్రతిఒక్కరూ వాల్మీకి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు అర్థగేరి శ్రీనివాసులు, నిట్రవట్టి మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, పరశురాం, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.